# కష్టజీవి

యస్. రాజయ్య

యాదయ్యను తల్లీతండ్రీ మట్టి తట్టలు మోసి డబ్బులు పోగేసి బి.యస్.సి. చదివించారు. కొడుకు ఫస్ట్‌క్లాస్‌లో పాస్ కాగానే తమ కష్టాలు గట్టెక్కాయని సంతోషించారు. ఎక్కడైనా మంచి కొలువు దొరుకుతుందనుకుంది యాదయ్య భార్య లక్ష్మి. యాదయ్యకి చిన్నతనంలోనే పెళ్లి చేశారు. యాదయ్య తల్లీతండ్రీ ముంబాయిలో మట్టి పని చేస్తున్నారు. లక్ష్మి, యాదయ్య మహబూబ్‌నగర్‌నగర్ ప్రక్కన పల్లెటూర్లో వుంటున్నారు. యాదయ్య డిగ్రీ పాసయి సంవత్సరమైంది. హైదరాబాద్‌లో, మహబూబ్‌నగర్‌లో ప్రయత్నించాడు ఏ చిన్న ఉద్యోగమైనా సరే. ఎంతో కొంత సంపాదించి తల్లిదండ్రులకు సాయపడాలని. తనకు ఉద్యోగం దొరక్కపోయేసరికి కూలినాలి చేసి లక్ష్మి ఇంటిని నడుపుకొస్తోంది. తను ఏం చేయాలి? కొలువు ఎక్కడ దొరుకుతుంది? ఆలోచిస్తూ ఇంటి అరుగుమీద కూర్చున్నాడు.



''అన్నా! నాయన ఫోన్ చేసిండట'' అంటూ పన్నెండేళ్ళ తమ్ముడు మల్లయ్య వచ్చి చెప్పాడు.

వెంటనే లేచి పరిగెత్తినట్లుగా రోడ్డుకు అవతల ప్రక్కనున్న రోషన్ అలి కొట్టుకెళ్లాడు. రోషన్ అలి చిల్లరకొట్టు నడుపుతుంటాడు. అతని కొట్లో టెలిఫోన్ కూడా వుంది. రోషన్ అలి కొట్టుకు వెళ్లేసరికి, ఫోన్ రిసీవరు తీసి ఉప్పు డబ్బాలో పెట్టి ''రా, యాదయ్యా మీ నాయన ఫోన్ చేసిండు చూడు'' అన్నాడు.

ఫోన్ సంభాషణ,

''హల్లో నాయినా బాగున్నావే, అమ్మ బాగుందా?''

''ఆ బాగనే వున్నమురా, నీవెట్లా ఉన్నవ్. తమ్ముడు, లచ్చిమి బాగున్నారా. బాగ సదివిస్తన్నవా?''

''బాగనే సదివిస్తన్ననే. బాగా సదివిన నాకే ఎంత తిరిగినా ఉద్యోగం దొరుకుతలేదు. ఏమి చెయ్యాల్నో అర్థంగాకుండా ఉంది''.

''బాధపడకు బిడ్డా! 'సబర్‌కాఫల్ మీఠా' అన్నారు. ఏ చదువులు సదవని మేము రెక్కలు ముక్కలు చేసికుంటున్నము. మీ అమ్మమీద నామీద పదివేలు అప్పు తీసి కుంటిమి మేస్త్రిగాడి దగ్గర. పిరిగా అన్నంబెట్టి, సుట్ట బీడీ ఖర్చుపోను మిగిలింది అప్పులేసుకుంటున్నడు. ఈ ముంబాయిల నూకలు కూడ పిరమే. ముక్కిపోయిన నూకలు వండిపెట్టి, పప్పో, పచ్చిపులుసో పోస్తడు. ఇగ జొన్నరొట్టెలు పొద్దంత తట్ట మోసి ఎవర్ని చెయ్యమంటే, ఎవరు చేస్తరు? మరాఠోల్లకు కూలి ఇచ్చి చేయించరాద, అంటే నేనెక్కణ్ణించి కూలి పైసలియ్యాల మరాఠి దానికి. కాంట్రాక్టర్ గాడికి లాస్ వచ్చిందంట. ఉన్నదాంట్లనే సదరుకొమ్మంటున్నడట.''

''నాయినా! నాకేదైనా మంచి ఉద్యోగం దొరికితే మీరు మట్టిపని మానేసి ఇంట్లుండాల్నే. ఇంత సదువు సదివి, మీ పని మానిపించలేకపోతున్నా''.

''బిడ్డా నీవు బాధపడకు. నీ కొలువుకేమి తొందర. మేమున్నముగద. దొరికినప్పుడే దొరుకుతుంది. అది మన చేతుల లేదు గదరా''.

''నేను గూడ ముంబాయి రావాల్నాయే. మీతో కల్సి పనిచేస్తా''.

''ఒద్దు నాయినా ఒద్దు. నీవు సదువుకున్నోడివి ఈ పనికి రావద్దు''.

''సరేలే''

''మరి పెట్టేస్తున్నా''

''మంచిది''

యాదయ్య మనసు మనసులో లేదు. తన పెళ్ళాం ఇక్కడ, అక్కడ కూలికైకిలి చేసి తనను తన తమ్ముణ్ణి సాదుతున్నది. తనకు చిన్నప్పుడే పెళ్లిచేసి సగం బాధ్యత తీర్చుకున్నారు తల్లిదండ్రి. లచ్చిమి చేతికి వచ్చిన రెండో సంవత్సరము నుండి కూలి చేస్తున్నది. తాను ఒక్క పని ముట్టుకునేవాడు కాదు. అదే అమ్మ, అయ్య అయి తిండి పెడుతున్నది. తాను నిమ్మలంగ సదుకోడానికి తోడ్పడింది. పెళ్లానికి బరువైపోయాడు ఉద్యోగం దొరకక. నేను కూడ ముంబాయి పోయి అమ్మా నాయిన పని చేస్తే తొందరగా అప్పు తీరుతది. ఔను అట్లానే చెయ్యాలె, కాని లచ్చిమి ఒప్పుకుంటుందో లేదో ముంబయి పోనీకి.

సాయంత్రం రొట్టె తినేటప్పుడు ఆ మాటే ఎత్తాడు. ''లచ్చిమీ! ఈడ కొలువు దొరుకుతలేదు. కూలినాలి జేస్తమంటే, సదుకున్నోడవు నీకేమి చాతనవుతదిరా అంటున్నరు. నా సదువైపోయినాక కూడ నీ రెక్కల కష్టంమీద బతకాల్సి వొస్తుంది. నేను కూడ ముంబాయి పోతా ఏదన్న పని సూసుకుంటా'' అన్నాడు సాలోచనగా.

''నువు పోతే ఈడ నాకేం పని? నేను కూడ ముంబయికి వస్తా'' అంది.

''అన్నా! నేను కూడా వస్తా'' అన్నాడు తమ్ముడు భయంగా.

''ఇంటికి తాళం పెట్టుండిరా! నీకు సదువొద్దా'' కోపంగా చూశాడు.

మల్లయ్య మాట్లాడలేదు. మిడిగుడ్లు వేసుకుని రొట్టె నములుతున్నాడు, భయంగా.

''అయినా నీకేం బాధ! నేను లేనా నిన్ను సాదనికె. బువ్వలేదా, బట్టలేదా! ఇంత సదివి మట్టిపని జేస్తనంటవ్! నీ మొగుడి కొలువు వొస్తే, నువ్వు మారాణివమ్మో అంటున్నరందరు! నీవు మట్టిపని చేస్తే నా ఇజ్జత్ ఏముంటది'' మొగుడ్ని కసురుకుంది లచ్చిమి గిన్నెలు సర్దుతూ యాదయ్యను చూడకుండా.

యాదయ్య కనుకొలకులలో నీళ్లు గిర్రున తిరిగినై. ఏమి చెయ్యాలో అర్థం కాలేదు. తాను పోతే లచ్చిమి వస్తనంటున్నది. అది అన్నదాంట్ల తప్పేమి లేదు. మొగుడు యాడ వుంటే పెళ్లాం అక్కడ వుంటది. లచ్చిమి వస్తే తమ్ముడు ఒక్కడు ఇక్కడ వుండి సదువుకోలేడు.

ఏదో నిర్ణయానికి వచ్చిన వాడిలా, జొన్నరొట్టె చింతపండు తొక్కుతో నమిలి, నీళ్లు తాగి బయటకు వెళ్లిపోయాడు.

ప్రక్క గుడిసె మేనత్త లచ్చమ్మది.

''లచ్చుత్తా, ఓ లచ్చుత్తా'' పి.ిచాడు యాదయ్య.

''యాదీ, ఏందిరా చీకట్ల గొచ్చినవు'' అంటూ తలుపు తీసింది.

మామ కూడ పలుకరించిండు.

''బిడ్డా యాది. ఏం సంగతులురా''. మంద



## లారాతో జాన్ లారిలప్పా...

బిపాషాకు జాన్ అబ్రహాంకు మళ్లీ చెడింది. ఈసారి కారణం లారాదత్తా. విక్రంభట్ తీస్తున్న ఎలాన్ సినిమా షూటింగ్‌లో వీళ్లిద్దరూ ఒకటే కువకువలు. బిపాషా కుతకుతలు. ఏంటి కథ అంటే మళ్లీ అంతా ఏమీ లేదంటారు. లారా నాకన్నాకూడా బిపాషాకే ప్యారా అంటాడు జానుడు. అసలు ఎలాన్ ఔట్‌డోర్‌లో లారా తనతోకన్నా బాయ్‌ఫ్రెండ్ కెల్లీతోనే ఎక్కువ గడిపిందని చెబుతాడు. లారా నోటా అదే మాట. తను తన హీరోలందరితోనూ ఇలాగే క్లోజ్‌గా వుంటానని వాక్రుచ్చింది. మనమూ విందాం...

కొట్టినట్లున్నడు మాట తడబడతా వున్నది.

''ఏం లేదు మామా, అమ్మ నాయిన చేసే దగ్గిర నీవు కూడ పనిచేస్తవు గదా''

''ఔ, ఇప్పుడెందుకురా అవన్నీ!''

''నేను లచ్చిమి ముంబాయిల పనికొత్తామనుకుంటున్న''

మామ గట్టిగా నవ్వి, ''ఇందికే నా కొడుకును సదివెయ్యలేదురా. ఇప్పుడు సూడు. ఎందుకు పనికి రాకుంట బోతివి గదా, 'గరీకా నహి, గాట్ కా నహి' అన్నట్లు'' పెద్దగా నవ్వాడు.

ఆ నవ్వు విని, ఒళ్లంతా తేళ్లు జెర్రులు పాకినట్లయింది. మామ కొడుకు ఏమి సదవకుంట తట్ట మోస్తన్నడు. తను ఇన్నాళ్లు సదుకుని మామ కొడుకు ఎల్లిగాని చేతికిందికి బోవాల్నా. ఏమి గతి బట్టిందిరా! ఈ కష్టం పగవాడిక్కూడ వొద్దు అనుకుని, కాస్సేపాగి ''మామా నువ్వు ఎప్పుడుబోతవో చెప్పు ముంబాయికి, నేను లచ్చిమి వస్తము''

''లచ్చిమి నువ్వు ఇద్దరు వచ్చి అక్కడేం జేస్తరురా''

''కూలినాలి! అమ్మ అయ్య అక్కడేమి జేస్తరో నేను అదే జేస్త''

''మరి గాబుడ్డోడ్ని ఏమిజేస్తవురా?''

''లచ్చుత్త దగ్గిర వొదుల్తా మామా. అత్తవైపు తిరిగి లచ్చుత్తా మేమొచ్చేవరకు వాణ్ణి జర సూస్కో నీ కాలు మొక్కుత'' అన్నాడు బ్రతిమాలుతున్నట్లుగా.

''మీరు ముంబయి పోండ్రిరా, ఇంత రొట్టె చెక్కనే కరువయిందా మాయింట్ల. లచ్చిమీ నీవు బేఫికర్‌గా పోయి రండ్రి బిడ్డా''

''మామ నువ్వెప్పుడు పోతానను కుంటున్నవే!''

''ఇయ్యాల ఏమారమురా''

''సోమవారమే''

''అయితే మళ్లా అయితారం పోతరా''

''అట్లయితే మేము కూడ నీతో గానాడే వొస్తము''

''చార్జీలకు పైసలున్నాయిరా''

''మా ఇద్దరికి నేనెట్లన్న బాధపడతనే, తాండూరుకు పోయి రిజర్వేషన్ కూడ చేయిస్త ముంబయికి''

''నాకవన్నీ వొద్దు యాదయ్యా టికెట్ కొనకరా, జనరల్ల పోతా''

''అట్లనే మామా సరే'' అనుకుంటూ వెళ్లిపోయాడు యాదయ్య తన గుడిసెలోకి.

* * *

అది తాండూరు రైల్వే స్టేషన్!

హుసేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్ వస్తున్నదని మొదటి గంట కొట్టారు స్టేషనులో. పబ్లిక్ అనౌన్స్‌మెంట్ కూడా అయింది. యాదయ్య మామ ముందుండే జనరల్ బోగి ఆగే దగ్గిరకెళ్లి నిలుచున్నాడు. వెనక గార్డు పెట్టెతోపాటు ఓ జనరల్ బోగి, ఇంజను వెనుక గార్డు పెట్టెతో ఒక జనరల్ బోగి వుంటాయి. ఇక మిగతావన్నీ స్లీపర్ క్లాసువి, ఎ.సి. స్లీపర్ క్లాసువి వుంటాయి. యాదయ్య ధోవతి మోకాళ్లపైకి చెక్కి అచ్చం పాలమూరు లేబర్‌లా భార్యతో రెండవ నంబరు ప్లాట్‌ఫాంపైకి ఎక్కాడు. ఆ ప్రక్కనే వాటర్ ఉమన్ కమలమ్మ ప్యాసింజర్లకు నీళ్లు పోస్తూ వుంది. ''ఎస్. సిక్స్ ఎక్కడ వస్తుందమ్మా!'' అని యాదయ్య అడిగాడు. ఆమె యాదయ్య ముఖం చూడకుండా నీళ్లు పోస్తూ ''ఆ బ్రిడ్జికింద వొస్తది పోరా అయ్యా'' అన్నది. యాదయ్య ఎస్.సిక్స్ బోగి గురించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి క్రింద నిలబడ్డాడు. ప్లాట్‌ఫాం మీద, ప్లాట్‌ఫాం అప్‌సైడ్లో ఇసక వేస్తే రాలని జనం. ప్రయాణీకులు ఎదురుచూస్తున్న హుసేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్ రానే వచ్చింది ప్లాట్‌ఫారం పైకి. అంతా బొంబాయి వెళ్లే వలస కూలీలే! మనిషి వెనక రెండు మూటలు, ఒక గోనెసంచి, జనరల్ బోగి దగ్గర ఒకరినొకరు తోసుకుని ఎక్కాలని ప్రయత్నం చేస్తున్నారు. దిగేవాళ్లు దిగలేక బండిలోనే వుంటే బండి కదిలిపోతుందేమో అని గోల చేస్తున్నారు.

నరసమ్మ తాండూరు రైల్వే స్టేషనులో ఓ లైసెన్సు కూలి. నరసమ్మ లైసెన్సు కూలేగాని ఎర్రబట్టలు వేయలేదు. తన దండకు నంబరు బిళ్ల కట్టుకోదు. ఏ బండి ఎప్పుడు వస్తుంది. ఆ బండికి ఏ పెట్టె ఎక్కడుంటుంది? జనరల్ బోగి ఏ స్థలంలో వస్తుంది. ఇత్యాది విషయాలు చెప్పి ప్రయాణీకులతో కలిసి మాట్లాడుతుంది. జనరల్ బోగీల్లో, ప్రయాణీకుల్ని వారి మూటల్ని తోసి కిటికీలోంచి డబ్బులు తీసుకుంటుంది. యాదయ్య మామ నరసమ్మ సహాయంతో తన మూటలతో జనరల్ బోగీలో దూరిపొయ్యాడు.

యాదయ్య, లక్ష్మి ఎస్.సిక్స్ డోర్ దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్లారు.

''ఏయ్, ఎవరయ్యా అది. జనరల్ బోగీలు బండికి ముందు, వెనకాల వుంటాయి. తొందరగా వెళ్లండి, ఇది కాదు మీరు ఎక్కే బోగి'' అన్నాడు టీటిఇ పెట్టెలోంచే.

''మీరు తలుపు తీయండ్రి సార్'' మూట నెత్తుకున్న యాదయ్య గట్టిగా అరిచాడు.

లచ్చిమి కూడా తలుపు తియ్యండ్రి అంటూ తలుపుపై బాదింది.

''యూజ్‌లెస్ ఫెలోస్ జనరల్ బోగి ఇది కాదంటే వినరేం. ఈ పాలమూరు లేబర్ ఇంతే! ఎక్కడ ఖాళీ వుంటే అక్కడ ఎక్కేస్తారు. రిజర్వుడు ప్యాసింజర్లను ఇబ్బంది పెడతారు'' అంటూ డోర్ తెరిచాడు. డోర్ తెరిచీ తెరవగానే ఇద్దరి మూటలు దాదాపు టిటిఇ కాళ్లమీద పడేట్టు వేసి ఇద్దరు పెట్టెనెక్కేశారు.

''అరరే, ఇదేం దౌర్జన్యంరా! జనరల్ బోగి ఇది కాదు స్లీపర్ క్లాసు అని చెపితే వినిపించుకోరేం. వచ్చే స్టేషన్‌లో దిగి జనరల్ బోగీకి వెళ్లండి. బండి కదిలింది. ఇప్పుడు దిగబోకండి. కాళ్లు చేతులు తెగిపోతాయి. బండిక్రింద పడి చనిపోతారు''.

''మీరేం దింపేయక్కర్లేదు సార్. మా దగ్గిర రిజర్వేషన్ టిక్కెట్లున్నాయి'' పాలమూరు యాసకు బదులుగా అచ్చతెలుగు ఉచ్ఛరించాడు.

''ఏది ఏదయ్యా మీ టిక్కెట్లు చూపించండి'' అంటూ టిక్కెట్లు తీసుకుని చూశాడు. యాదయ్యను లక్ష్మిని పైకి కిందకు చూశాడు. 'నీ పేరేంటి?' అని అడిగాడు.

'యాదయ్య, లక్ష్మి' అని చెప్పాడు యాదయ్య.

ధోవతి మోకాళ్లకు పైకి లాగి కట్టి నిమస్త్రి (సైన్ గుడ్డతో కుట్టిన చేతుల బనీను) తలకు తువ్వాలు చుట్టుకున్న యాదయ్య, రంగు వెలిసిపోయిన చీర కట్టి కుచ్చెళ్లు బొడ్లో దోపుకున్న లక్ష్మిని చూసి టిటిఇ ఆశ్చర్యపోయాడు. 'అదిగో ఆ మధ్యలో వున్నాయి మీ నంబర్లు, ముప్పయి ఆరు, ముప్పయి ఎనిమిది, నంబర్లు గుర్తుపడతారా? లేక నేను రానా!' అన్నాడు.

''నాకు తెల్సు సార్. నేను చూసుకుంటాను'' అన్నాడు యాదయ్య. తమ తమ సీట్లపై గోనె సంచుల మూటలు పెట్టి సెటిలయిపోయారు. అందరూ తనను, తన భార్యనే చూస్తున్నారు ఆశ్చర్యంగా. సూట్‌కేసులు, హాండ్ బ్యాగులు పట్టుకుని ఎక్కేవాళ్లే కాని ఇలా గోనెసంచులతో రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ఎక్కరు. ప్యాసింజర్లు వాళ్లను వింత మనుష్యులను చూసినట్టు చూస్తున్నారు. అందరూ ఎర్రగా బుర్రగా వుండి నీటుగా డ్రస్ చేసుకుని వున్నారు.

ట్రైన్ టికెట్ ఎగ్జామినర్ డోర్ లాక్‌చేసి యాదయ్య ప్రక్కన వచ్చి కూర్చున్నాడు.

''ముంబాయిలో ఎక్కడికెళ్లాలయ్యా?''

''మాటుంగా సార్''

''ఎందుకు వెళ్తున్నావయ్యా'' అన్నాడు నవ్వుతూ.

''మా అమ్మ నాన్న అక్కడే పనిచేస్తున్నారు సార్. ఇక్కడ ఏమీ పని దొరకడం లేదు సార్, అందుకని....''

నీవేమైనా చదువుకున్నావా?

''బి.యస్‌సి ఫస్ట్‌క్లాస్ సర్''

టిటిఇ గుండె బద్దలైంది. యాదయ్య వేషం చూస్తే అచ్చం పాలమూరు లేబర్‌లాగ వున్నాడు.

# పేదవాడు పికాసో



● ఒకరోజున ప్రముఖ చిత్రకారుడు పికాసో ఇంటికి ఓ స్నేహితుడు వెళ్లాడు. కొద్దిసేపు ఆయన ఇల్లంతా పరీక్షగా చూశాడు.


''పికాసో! నీ ఇంట్లో గోడలమీద ఎక్కడా, నువ్వు గీసిన చిత్రం ఒక్కటి కూడా వ్రేలాడదీసి లేదు. నీ బొమ్మలంటే నీకు ఇష్టంలేదా ఏమిటి?'' అన్నాడు.

పికాసో వెంటనే ''నా బొమ్మలంటే నాకు చాలా ఇష్టం. అయితే, వాటిని కొనగలిగేంతటివాణ్ణి కాదు నేను'' అన్నాడు.

● చాలా కాలం తర్వాత నవ్వుల రాజు చార్లీ చాప్లిన్‌ను ఒక మిత్రుడు కలిశాడు.

''మిత్రమా! నీ వైవాహిక జీవితం ఎలా వుంది?'' అని అడిగాడు.

చార్లీచాప్లిన్ తమాషాగా నవ్వుతూ, ''పెళ్లయిన కొత్తల్లో నేను చాలా సంతోషంగా వుండే వాణ్ణి. రోజంతా పనిచేసి ఇంటికి వచ్చేసరికి నా చిన్నారి కుక్క నా చుట్టూ తిరుగుతూ, నన్ను చూసి మొరిగేది. నా భార్య చెప్పులను తీసుకొచ్చి ఇచ్చేది. అయితే, సంవత్సరాలు గడిచేసరికి అన్నీ మారిపోయాయి. ఇప్పుడు నేను ఇంటికి వచ్చేసరికి నా కుక్క చెప్పుల్ని తీసుకొస్తోంది. నా భార్య నా మీద మొరుగుతోంది.!'' అన్నాడు.



● విశ్వ విఖ్యాత రచయిత గోల్డ్‌స్మిత్‌తో ఓ అభిమాని, '' మనలో అనేక మంది అతి ఎక్కువగా మాట్లాడుతూ వుంటాము. మరి కొందరం అతి తక్కువగా ఆచితూచి మాట్లాడ తాము. వీరిలో ఎవరిది సరైన పద్ధతి?'' అని అడిగాడు.



గోల్డ్‌స్మిత్ నవ్వుతూ,'' ఏమీలేని విషయాన్ని చెప్పడం ఎలాగో మనలో చాలా మందికి తెలుసు. అయితే, మనలో కొద్ది మందికి మాత్రమే తెలుసు – అవసరమైన విషయాన్ని మాత్రమే ఎలా చెప్పాలో, ఎప్పుడు చెప్పాలో'' అన్నాడు.



● ఒకసారి సుప్రసిద్ధ హాస్య నటుడు బాబ్‌హోప్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు. అతను వెంటనే ఒక పత్రికలో ఇలా ప్రకటన ఇచ్చాడు.

'' నాకు ఓట్లు వేసిన వారందరికీ నా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. నాకు ఓట్లు వెయ్యని వారందరికీ నా భార్య తన కృతజ్ఞతలు తెలియజేస్తోంది.''

● హాస్యనటుడు బ్రింగ్ కాస్బీ భార్యకు యాక్సిడెంట్‌లో కుడి చెయ్యి బొటనవేలు తెగిపోయింది. ఈ విషయంలో కోర్టుకు వెళ్లదలచుకొని ఆమె భర్తతో బాటు ఒక లాయర్‌ను కలిసింది. విషయాన్ని చెప్పి తనకు కోర్టువారి ద్వారా రెండు లక్షల డాలర్లు నష్టపరిహారంగా ఇప్పించమని కోరింది.

'' మీ బొటనవేలు రెండు లక్షల డాలర్లు విలువ చేస్తుందని మీరు ఎలా అనుకుంటున్నారు? అడిగాడు లాయర్.

ఎందుచేతనంటే, నా బొటనవేలు వల్లనే గదా నా భర్తను ఎప్పటికప్పుడు దాని అడుగున అణచిపెట్టి వుంచ గలుగుతున్నాను'' చెప్పింది ఆమె.

– పి.వి. సుజాతా రాయుడు, సికిందరాబాద్



# భూమికాకు సల్మాన్ లిఫ్ట్

ఉత్తరాది పిల్ల అయిన ప్పటికీ భూమికా చావ్లాకు బాలీవుడ్‌లో రావలసినంత గుర్తింపు రాలేదు. 'తేరేలియే' (తెలుగు శేషు) సినిమా తనకు నటిగా మంచి గుర్తింపు అయితే ఇచ్చింది కానీ పెద్దగా సినిమాలు తెచ్చి పెట్టింది లేదు. సల్మాన్‌కు మాత్రం ఈ పిల్ల మీద తెగ నమ్మకం. అందుకే ఇప్పుడు తన సొంత సినిమా 'దిల్‌నే జిసే అప్నా కహా'లో చాన్స్ ఇచ్చాడు. బావ అతుల్ అగ్ని హోత్రి దర్శకుడు. పిన్ని హెలెన్ మరో ముఖ్య పాత్ర ధారి. కెనడాకు చెందిన కైనాజ్ అనే పిల్ల ఇందులో గ్లామర్ నాయిక.

నమ్మశక్యంగాక ఇంగ్లీషులో సంభాషణ మొదలుపెట్టాడు. యాదయ్య ఇంగ్లీషు ఫ్లూయెన్సీకి, ఉచ్చారణకి, టి.టి.ఇ.తో సహా పెట్టెలో వున్న వాళ్లంతా అవాక్కయి ముక్కున వేళ్లేసుకున్నారు.

''మీ అమ్మనాన్న ఏం పని చేస్తున్నారు మాటుంగాలో''.

''పాలమూరు వాళ్లకు ఏం పని దొరుకుతుంది సార్, మట్టి తట్టలు మోయడం తప్ప. పాలమూరు లేబర్ వరల్డ్‌వైడ్ ఫేమస్ సార్'' అన్నాడు నవ్వుతూ.

''నీవు వెళ్లి ఏం పని చేస్తావయ్యా చదువుకున్న వాడివి''

''అదే పని సార్, లేబర్ పని. ఏ పని దొరికితే అది చేసి కడుపు నింపుకోవాలి''

''కనీసం నీవు ప్యాంటు షర్టు కూడా వేసుకోలే దేంటయ్యా, అంత చదువుకుని లేబర్ కంటే హీనంగా తయారయ్యావు''

''సార్, మీరు ఈ డ్రస్ ఎందుకు వేసుకున్నారు? మిమ్మల్ని టిటిఇ అని గుర్తించేందుకు కదా! మరి నేను ఈ డ్రస్సు ఎందుకు వేసుకున్నాను? ఇది లేబర్ డ్రస్. ఈ పంచె కట్టడం, నిమీస్త్రి, తలకు తువ్వాలు కాకుండా ఏ పాంటో షర్టో వేసుకున్నాననుకోండి, ఎవడూ నాకు లేబర్ పని చెప్పడు. 'నీకేం చేతవుతుంది, పోరా!' అంటారు. నాకు బట్టలున్నాయి. వేసుకుని ఎక్కడికి వెళ్లాలి? నన్నెవరు చూస్తారు?'' అన్నాడు పక్కున నవ్వుతూ.

నోరు తెరిచాడు టి.టి.ఇ. ఎంత తెలివిరా వీడికి అనుకున్నాడు.

బండి 'మంతటి' దాటింది, వేగం పుంజుకుంది.

టి.టి.ఇ. వెనక్కి చేరగిలపడి కళ్లు మూసుకున్నాడు.

తన కుటుంబం మనసులో మెదిలింది.

ఇలాంటి తెలివిగల కొడుకు నాకు ఒక్కడుంటే, ఎగిరి గంతేసేవాడిని అనుకున్నాడు.

తనకూ ముగ్గురు కొడుకులున్నారు. ఏమిటి లాభం? ఒక్కడూ పదవ తరగతి పాస్ కాలేదు. ''పండిత పుత్రా పరమశుంఠా'' అన్నట్లుగా ఉంది. పెద్దవాడు ఎనిమిదో తరగతి పాస్ కాలేదు. రెసిడెన్షియల్ స్కూల్లో వేశాడు. చదవలేక చాలాసార్లు పారిపోయి వచ్చాడు. ఇంక వదిలేశాడు. హమాలి మస్త్రీలో మేస్త్రిలతో ఇళ్లకు రంగులు రుద్దడానికి వెళతాడు. రెండవవాడు పది నాలుగుసార్లు ఫెయిలై, ఇంటి దగ్గిర వుండి పక్కింటమ్మాయికి సైట్ వేస్తున్నాడు, మూడోవాడు పది ఫెలయి దాదాగిరి చేసి రౌడీషీటర్ కింద పోలీస్ స్టేషన్లో నమోదయ్యాడు. తనదేం తప్పు? మంచి బట్టలు తేవడం తప్పా! మంచి భోజనం పెట్టడం తప్పా! ఓరోజు హుస్సేన్‌సాగర్, ఓరోజు గోదావరి ఇంకోరోజు చార్మినార్ ఇలా బండ్లలో రాత్రిపగలు తిరుగుతూ పిల్లల మీద ఎక్కడ కాన్సన్‌ట్రేట్ చేయగలడు? ఇంట్లో వున్నప్పుడు చదవరా అని వత్తిడి తెస్తాం. ఆ తర్వాత 'కుక్క తోక వంకర' సామెత అవుతుంది. ఇక ఆవిడ సంగతి సరేసరి. సినిమాలు, షోకులు, చుట్టాలు, ఫ్రెండ్స్ ఇళ్లకు పోవడంతో సరిపోతుంది. తాను చదువుకున్నదైనా, ఏం చదివావురా ఈరోజు, ఏదీ నీ హోంవర్క్ తియ్యి అని ఒక్కడిని కూడా అడగదు. ఎప్పుడు వచ్చినా అన్నం పెడుతుంది. ఎక్కడికెళ్లావు ఇంత రాత్రివరకు అని అడగదు. డబ్బులు ఎన్నంటే అన్నిస్తుంది. వాళ్ల తండ్రి సంపాయించటం లేదా వాళ్లకు గాక ఇంకెవరికి పెడతాము అనే ధోరణి.

తన పేరు చెప్పుకుని అహంభావంగా తిరగడం తప్ప.

తనకు కావాల్సిన చదువు వాళ్లు చదవటం లేదు. వాళ్లు ఎలా బ్రతుకుతారో అనే బెంగ పీడిస్తోంది.

ఇక తన కొడుకులను 'జులాయి' తిరుగుళ్ల నుండి ఏ దేవుడు బాగుచెయ్యలేడు. కష్టపడేవాడే నిజమైన గుణవంతుడు అనుకున్నాడు.

ఎదురుగా యాదయ్య నిద్రపోతున్నాడు. యాదయ్య చేతిని ఎందుకో ఆప్యాయంగా తడిమాడు టి.టి..

★